:: "శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం" ::

:: రచన :- శ్రీ అన్నమాచార్యుల వారి సంకీర్తన – 09.09.2021 ::

:: గానం :- ప్రియా సిస్టర్స్, చెన్నై ::

**01.** పల్లవి : మత్స్య కూర్మ వరాహ మనుష్య సింహ వామనా ।
ఇచ్చ రామ రామ రామ హిత బుద్ధీ కలికీ ॥ ॥ మత్స్య కూర్మ ॥

**02.** చరణం : నన్నుగావు కేశవ నారాయణ మాధవ ।
మన్నించు గోవింద విష్ణు మధుసూదన ।
వన్నెల త్రివిక్రమ వామనా శ్రీధరా ।
సన్నుతించే హృషికేశ సారకు పద్మనాభ ॥ ॥ మత్స్య కూర్మ ॥

**03.** చరణం : కంటిమి దామోదర సంకరుషణ వాసుదేవ ।
అంటేజాలు ప్రద్యుమ్నుడా అనిరుద్ధుడా ।
తొంటే పురుషోత్తమ అథోక్షజా నారసింహమా ।
జంటవాయకు మచ్యుత జనార్దన ॥ ॥ మత్స్య కూర్మ ॥

**04.** చరణం : మొక్కేము ఉపేంద్ర హరి మోహన శ్రీకృష్ణరాయ ।
యెక్కితి శ్రీ వేంకటము ఇందిరానాథ ।
ఇక్కువ నీ నామములు ఇవియే నా జపములు ।
చక్కగా నీ దాసులము సర్వేశ అనంత ॥ ॥ మత్స్య కూర్మ ॥

\- - -